మా గృహ నిర్మాణం

-మునిమాణిక్యం నరసింహారావు

ఈ అద్దె కొంపలలో ఉండి అవస్థలు పడలేక స్వంత ఇల్లొకటి కట్టించుకోవలెనని అభిలాష పడ్డాను. 'ఇల్లుకట్టి చూడండి. పెండ్లిచేసి చూడండి' అన్నారు. ఇది లోకోక్తి. ఇల్లు కట్టి చూడండి అన్నారు గానీ ఇల్లు కడతానని కొంపలో అని చూడండీ తెలుస్తుంది! నేనన్నానేమో అనుభవించానేమో చెపుతాను ఆ సంగతి, ముందు మా శిరోమణి సంగతి చెప్పనీయండి.

ఎందుకంటే ఇల్లు కట్టడం అంటూ వస్తే శిరోమణి ప్రశంస తేకుండా ఉండటానికి వీల్లేదు. పాండవారణ్య వాస కథ చెప్పడానికి నలోపాఖ్యానం ఎట్లా అవసరమయిందో, అలాగే నా గృహ నిర్మాణ ప్రయత్నానికి ముందు మా శిరోమణి సంగతి చెప్పటం అవసరం అయింది.

మా శిరోమణికి ఒకసారి... ఇల్లు కట్టాలని బుద్ధి పుట్టింది. అతని వద్ద చేతిలో నాలుగు వందల రూపాయలూ ఉన్నాయి. గుంటూరులో వెయ్యి గజాల నివేశన స్థలమూ ఉంది. ఆ స్థలంలో ఒక చక్కని గృహ నిర్మాణం చేయాలని అతనికి ఒక పెద్ద ఊహ కలిగింది. నాలుగు వందలు పెడితే ఏదో ఒకరకం కొంప ఒకటి కట్టటం అంత అసాధ్యమైన పని కాదు. కాని అతని ఉద్దేశం ఆ తక్కువ మొత్తంతోనే అన్ని సౌకర్యాలు కమాండు చేసే ఇల్లు కట్టాలని.



గృహ నిర్మాణాన్ని గురించి కొన్ని పుస్తకాలు చదివితే తాను చౌకగా ఇల్లు కట్టడమే కాకుండా అఖిలాంధ్రవనికి కూడా ఒక నిరాడంబరమైన ఆదర్శాన్ని కల్పించవచ్చునని తోచింది.

''వెధవలు, మన ఆంధ్రులకు బుద్ధి లేదు. వేలకు వేలు పోసి లంకంత లోగిళ్ళు కడతారు. దరిద్రపు కొంపలు గొడ్ల సావిళ్ళలాగా తయారు అవుతాయి. గాలి వచ్చే మార్గమూ ఉండదు. పడకగదీ అంటూ అసలు ఉండదు. చచ్చేటంత మందంగా గోడలూ, దయ్యాలలాంటి సావిళ్ళూనూ. ఎందుకూ పనికి రాకుండా కడతారు. ఇంకో పద్ధతిలో కట్టడమూ తెలియదు.'' అని అంటూ ఉపన్యాసం సాగించాడు శిరోమణి ఆ రోజు నుంచీ.

ఇక గృహ నిర్మాణాన్ని గురించి చదవాలె. తదర్థం 'హిగింబాదమ్స్' నుండి కాటలాగు ఒకటి ముందు తెప్పించాడు. ఇల్లు కట్టడానికై నిలువ ఉంచుకున్న నాలుగు వందలలో నుంచీ పుస్తకాల కోసం డబ్బు ఖర్చు పెట్టడం తెలివితక్కువ పని అని అతనికి తెలియకపోలేదు. అందుకని ఇరవై రూపాయలు మాత్రం వ్యయం చేసి నికరమైన జ్ఞానాన్ని ఇచ్చే పుస్తకాలు కొన్ని మాత్రం తెప్పించాడు.

అవి క్షుణ్ణంగా చదివాడు. జపాను వారి గృహ నిర్మాణ పద్ధతీ, ఇంగ్లండులో కంట్రీ హౌస్ నిర్మాణమూ, జర్మనీలో పద్ధతీ, నీగ్రోలు, ఎస్కిమోలు మొదలగు వారు ఇండ్లు కట్టే పద్ధతీ వారి నేర్పరితనమూ, మొదలైన విచిత్ర విషయాలు ఎన్నో మాకు ఆయన చెపుతూ ఉంటే మేము ఆశ్చర్యంతో చెవులు నిక్కపొడుచుకొని వింటూ ఉండేవాళ్ళం.

తదుపరి దొంగలకు అలవికాని ఇళ్ళు కట్టే పద్ధతిని గురించి చెపుతూ ఉండేవాడు. ఒకదాని ప్రక్కన ఒకటి ఒకటిన్నర అడుగుల ఎడంలో, రెండు గోడలు ఒక ఇటుక వరస మందాన లేపి ఆ రెండు గోడల మధ్య ఇసుక పోస్తే, ఇక దొంగ అక్కడ కన్నం వేయటానికి వీలు లేదు. అతి చౌకలో దొంగలకు అలవిగాని ఇల్లు కట్టే పద్ధతి. ఇది ఇల్లాగ నాలుగు గోడలూ కట్టిన గదిలో బంగారం పారేసుకున్నా దొంగలకు అందదు అని అంటూ ఉండే వాడు. ఆయన చెప్పే పద్ధతులు విన్నప్పుడు మట్టుకు అటువంటి ఇల్లొకటి కట్టి బంగారం పారేస్తే బాగుండుననూ అనిపిస్తూండేది. గృహ నిర్మాణ విషయమై ఆయన చూపిస్తున్న జ్ఞాన సంపత్తును గూర్చి మేము 'ఊహూ' గర్వపడుతూ ఉండేవాళ్ళం.

వూళ్ళో ఎక్కడున్నా పునాదులు తీస్తున్నట్టు కనపడిందా అక్కడికి మేము తయారు. వెళ్ళి ఆ యజమానిని ఎంత కష్టపడి అయినా సరే కలుసుకుని, ''అయ్యా మీరు ఏదో ఇల్లు కట్టే ప్రయత్నంలో ఉన్నట్టున్నారు. శిరోమణి గారిని కలుసుకొని ప్రసంగించారా'' అనటం, అతడు మేము భయపడ్డట్టుగానే 'లేదండీ' అనే వాడు. 'అయ్యయ్యో, మీరు ఆయనతో సంప్రతించకుండా ఏ ప్రయత్నమూ చెయ్యకండీ, గృహ నిర్మాణ విషయంలో ఆయన నిధి'... అట్లాగ అని చెప్పే వాళ్ళం. ఆయన మర్నాడు శిరోమణి వద్దకు వచ్చాడా సరేసరి (మేము అంతగా చెప్పినా తెలివి తక్కువ వెధవలు వచ్చేవాళ్ళుకారు) లేకపోతే శిరోమణినే అక్కడికి పట్టుకెళ్ళి ఆయనెదుట నుంచోబెట్టి, ఉపన్యాసం ఇప్పించేవాళ్ళం. అయితే వాళ్ళు తెల్ల పోయి వినేవాళ్ళు.

ఇట్లా, మనిషైనవాడు ఎందుకు కడుతూ ఉన్నాడు తనకూ, తన కుటుంబానికీ, నీడ కోసమున్నూ, తన ఆస్తిని దొంగలు ఎత్తుకొని పోకుండా రక్షించుకోవటానికినీ... అందులో ఆస్తి రక్షణే ముఖ్యమైనది కాబట్టి దొంగలూ, వాళ్ళూ ఇండ్లల్లో ప్రవేశించడానికి అవలంబించే మార్గాలూ, వాళ్ళ పద్ధతులూ, రకరకాల దొంగతనాలూ ఇవన్నీ చదివితే కాని, ఆ పద్ధతులు అన్నింటికీ అలవికాని గృహ నిర్మాణం ఇదమిత్థం అని నిర్ణయించటానికి వీలు లేదు. అందుచేత మనవాడు ఒక సంవత్సరం పాటు తత్ సంబంధమైన వాఙ్మయం అంతా గాలించి క్షుణ్ణంగా చదివాడు. అగ్ని భయమూ, చోరభయమూ మొదలైనవి ఏమీ లేకుండా చౌకలో ఇల్లు కట్టే పద్ధతి ఇప్పుడతనికి తెలిసింది.

ఇల్లు కట్టే పద్ధతి తెలిసేటప్పటికి డబ్బు చాలా భాగం అయిపోయింది. రెండు వందలు కాబోలు అప్పటికి ఉన్నాయి. ఆ రెండు వందలతో ఇల్లు కట్టడానికి చాలేటట్టు లేదు.

అయితే ఆ ఉన్న మొత్తానికి ఇంకో రెండు వందలు అప్పుజేసి కలిపి, ఇల్లు కడితే ఆ అప్పు ఆ ఇల్లే తీర్చుకోదా అనీ, తాను ఇన్నాళ్ళూ చదివి చదివి సంపా

దించిన జ్ఞానం వల్ల మూడు వందల లోనే ఇల్లు కట్టలేనా అనీ అతనికి తోచింది. కాని ఇప్పుడు ఆ కాస్తా, ఇల్లు కట్టడానికి వినియోగిస్తే, ఇక తనకు జన్మలో ఆ శాస్త్రంలో పరిపూర్ణమైన జ్ఞానము సంపాదించటానికి అవకాశం ఉండదన్న మాట నిశ్చయం, అందుచేత...

ఇంకా పుస్తకాలు కొని ఆ జ్ఞానాన్ని పూర్తిగా సంపాదించుకోవాలెననీ, ఇల్లు సంగతి దర్మిలా ఆలోచించుకోవచ్చుననీ అతనికి తోచింది. అందుకని పుస్తకాలు కొని ఇంకా జ్ఞానాభివృద్ధి చేసుకున్నాడు.

ఆ నెలలోనే 'గృహ నిర్మాణము దాని చరిత్రము' అని ఒక చక్కని వ్యాసం వ్రాశాడు. అందులో సృష్ట్యాదిలో మానవుడు గుహలలో నివసించిన దగ్గర నుంచీ మొదలుపెట్టి, ఏదో ఒక ఆచ్ఛాదన కోసం మానవ హృదయం ఎట్లా పరితాపం పొందిందీ చూసి గృహ నిర్మాణాభిముఖంగా మానవ ప్రయత్నాలు, ఏయే దేశాలలో, దేశ పరిస్థితుల ననుసరించి, ఏయే విధంగా పరిణామం పొందినవో చూసి, వర్తమాన కాలంలో గృహ నిర్మాణం ఎట్టి మహత్తరమైన సృష్టివైచిత్ర్యంగా తయారైందో అగుపర్చాడు.

ఆ వ్యాసాన్ని మెచ్చుకోని వారు లేరు. చారిత్రక పరిశోధన మండలి వారు కూడా శిరోమణిని అభినందించారు.

ద్రవ్య లాభం మట్టుకు ఏమీ కలుగలేదు...

అక్కడ నుంచి అతడు వివిధ పత్రికలకు ఈ విషయమై వ్యాసాలు పంపడం సాగించాడు. గ్రంథావలోకనం ఎక్కువైంది. గృహ నిర్మాణం విషయమై దొరికిన పుస్తకమల్లా చదివాడు.

గుంటూరులో ఉన్న వెయ్యి గజాల నివేశన స్థలం ఇక అతనికి అనవసరం అనిపించింది.

అదీగాక గుంటూరు అతనికి ఇరుకైపోయింది. అంటే అతని విశాల దృష్టిలో గుంటూరు చాలా చిన్న ఊరు అయింది. ఆ స్థలం అమ్మివేస్తే, ఉన్న అప్పులూ తీర్చుకోవచ్చు. రెండు మూడు వందలు చేతపట్టుకొని మద్రాసు వెళ్ళవచ్చునని తోచింది.

కొద్ది రోజులకే మద్రాసు చేరాడు.

మద్రాసు వెళ్లిన తరువాత... 'మూడు వందలలో ముచ్చట అయిన యిల్లు.' అనే వ్యాసం వ్రాశారు. మూడు గదులూ, ఒక వంట ఇంటితో సహా, మూడు వందలతో ఒక ఇల్లు కట్టడం ఎల్లాగ సాధ్యమో చూపిస్తూ దానికి కావలసిన వస్తువులూ, వాని ధరలూ, ఆ లెక్కలూ, ఆ ప్లానులూ, సమస్తమూ తయారు చేసి వ్రాసి చూపాడు. దానితో అతనికి అద్భుతమైన పేరు వచ్చింది. గవర్నమెంటు వారు శిరోమణిని వెంటనే ఆర్కిటెక్టుగా నియమించకపోవడం కేవలం అన్యాయం అనిపించింది. అతనిని అందరూ వేనోళ్ళ పొగిడారు.

అక్కడ నుంచి అతనికి ఒకటే పిచ్చి. పుస్తకాలు కొనటం, చదవటం ఇప్పటి కాల పరిస్థితులనూ దారిద్ర్యాన్ని పట్టి ఇల్లు చౌకలో ఎట్లాగూ కట్టవచ్చునో, గవర్నమెంటు వారు తాము కట్టే భవనాలలో కొద్ది మార్పులు చేస్తే ఎన్ని లక్షలు ఆదా చెయ్యవచ్చునో మొదలైన విషయాలు ఎన్నో అతడు బయటపెడుతూంటే ఆంధ్రావని అట్టుడికినట్టు ఉడికిపోయింది. ఇట్టి విషయమై జ్ఞానంలో శిరోమణి నిధి అయిపోయినాడు. కీర్తి వచ్చింది కానీ... ఆర్థికంగా మట్టుకు అతనికేమీ లాభించలేదు!! లాభించలేదని అతడు నిరుత్సాహమూ చెందలేదు. గృహ నిర్మాణంలో నుంచి, అతడు గృహ సౌందర్య విషయమై... 'ది ఈస్తటిక్స్ ఆఫ్ ది హోమ్' తెలుసుకోవడం మొదలుపెట్టాడు. అదో ఏడాది తీవ్రంగా చదివాడు. తరువాత పశ్చిమ దేశాలలో గృహ నిర్మాణమూ, ప్రాగ్దేశాలలో గృహ నిర్మాణమూ ఈ రెంటికి గల సామరస్యమూ భేదమూ అంటూ మరొక వ్యాసం వ్రాశాడు.

గృహ నిర్మాణాన్ని గురించి చదువుతూ ఉన్న రోజులలోనే ఆయనకు వాస్తు శాస్త్రంతో పరిచయం కలగటం సంభవించింది. అది క్షుణ్ణంగా చదివిన మీదట ఆయన మనస్సు జ్యోతిషం మీదికి పోయింది. ఇక అప్పటి నుండీ ఆయన జ్యోతిషం మీద పట్టించాడు.

ఇంతకూ, ఆయన అప్పటికీ ఇప్పటికీ ఇల్లు కట్టలేదు. కాని ఇల్లు కట్టడాన్ని గురించీ, ఆ శాస్త్రానికీ సన్నిహితమైన వాస్తు జ్యోతిశ్శాస్త్రాలను గురించీ శిరోమణికి తెలిసినంతగా ఇంక ఎవ్వరికీ తెలియదు.

ఇంతకూ ఎందుకు చెప్పానంటే ఇదంతా... అదిగో ఆ చివర వాక్యం ఉందే, అప్పటికీ ఇప్పటికీ... అని అదే ఆ వాక్యమే మా ఇద్దరి జీవితాలను కలిపి కుట్టింది ... అదే మా జీవిత పథాలను కలుపుతూ ఉన్న అడ్డ రోడ్డు. అదే మా జీవిత స్రవంతులను కలుపు వారా వధి. మా జీవిత సంగీతానికి మేళ కర్త. అదే ఆహత నాదం. మా జీవిత విపంచులు ఆ వాక్యం స్ఫురించే అర్థంలో మాత్రం ఏకశ్రుతిని పొందినవి. ఒకే శ్రుతిలో ఉన్న వీణాతంత్రులలో ఒక దానిని కదిలిస్తే రెండో తీగలో కూడా అదే విధంగా కదలిక కలిగినట్లు అతని జీవిత విపంచిపై జన్మించిన నాదమే నా జీవిత విపంచిపై కూడా సంవాది న్యాయానుగుణ్యంగా మ్రోగింది. ఆ వాక్యార్థం యొక్క అనుభూతియే మా యిరువురి జీవితాలలోను రసోద్దీపకమైన ఘట్టము. ఆ వాక్య స్ఫురణలో ఉత్పత్తి అయిన నాదాలే మా ఇరువురి జీవితాలలో ఆరోహణా క్రమణ ఊర్ధ్వముఖంగా బయలుదేరి మూలాధార స్వాధిష్ఠాన, మణిపూరక అనాహతాది చక్రపరంపరను దాటి తారస్థాయిలో మేళవించినై. అందుచేతనే ఆ కథ అంతా చెప్పవలసి వచ్చింది.

***

ఇక నా సంగతి.

నేనూ ఇల్లు కడదామని తీవ్రంగా ఆలోచించాను. ప్లానులు కూడా తయారు చేశాను. ఇంటికి ముందు వసారా, దక్షిణాన పడకగదీ, పడమట వంట ఇల్లూ, మధ్య హాలూ ఉండేటట్టు ఏర్పాటు చేశాను. మా అమ్మాయి 'నాకో గది ప్రత్యేకంగా కావాలెనాన్నా' అన్నది ఇదంతా గ్రహించి.

''నీకు గది ఎందుకే. రేపో ఎల్లుండో అత్తవారింటికి పోయేదానివి... దాని

ఆంధ్ర కేసరి

ఒకసారి విశ్వనాథ సత్యనారాయణగారికి రాష్ట్ర సచివాలయంలో ఏదో పని కావలసి వచ్చింది. చాలా రోజులుగా ఆ వ్యవహారం తెమలకపోవడంతో ఏదో సందర్భంలో టంగుటూరి ప్రకాశం పంతులు గారిని కలిసినప్పుడు ఆ విషయం ప్రస్తావించారు. సచివాలయంలో వారికి కావలసిన పని ఎంతవరకు వచ్చిందో తెలుసుకోమని ప్రకాశం గారిని అడిగారు. అందుకు ప్రకాశం గారు కొంత విముఖత చూపుతూ- ''ఆ సచివాలయం పెద్ద అడివి. దానిలో పనులు అలాగే వుంటాయి'' అన్నారు.

అందుకు విశ్వనాథ ఓ చిరునవ్వు నవ్వి ''అందుకే కదండీ తమకు మనవి చేసుకున్నది. మీరు ఆంధ్రకేసరి కదా! ఆ అడవి మీకొక లెక్క కాదు'' అన్నారు.

ఆ మాట విన్నాక ఆంధ్రకేసరికి ఆ పని నెత్తిన వేసుకోక తప్పింది కాదు.



అగ్ర స్థానం సమయస్ఫూర్తి

ఒకసారి అనకాపల్లిలో కృష్ణతులాభారం నాటకం ప్రదర్శిస్తున్నారు. స్థానం నరసింహారావు సత్యభామగానూ, కె. గోవిందరావు రుక్మిణిగానూ నటిస్తున్నారు. చివరి రంగంలో కృష్ణుణ్ణి రుక్మిణి వచ్చి తులసి దళాలతో తూస్తుంది. రుక్మిణి తులసీదళం పుచ్చుకుని భక్తిభావంతో ''ఫలమో, ఘనరసంబో, పత్రమో, పుష్పమో,

గొనుచు భక్తి నిన్ను గొలుచు వారి కీవు

వశుడగుటయే సత్యమేని,

ఈ తులసీదళము నిన్ను తూచుగాక''

అని పద్యం చదువుతూ త్రాసులో వుంచింది. కాని సాంకేతిక లోపం వల్ల అనుకున్న ప్రకారం కృష్ణుడు కూర్చున్న సిబ్బె పైకి లేవలేదు. స్టేజి మీదున్న వారందరికీ నిలువు గుడ్లు పడ్డాయి. జనం గొల్లుమన్నారు. అప్పుడు స్థానం వారు ''అక్కా! భర్తకు యిలాంటి స్థితి పట్టినది గదా అన్న ఆవేదనలో నీ ధ్యానము నిలకడ తప్పినట్టుంది. మరల మనస్సుని లగ్నము చేసుకుని తులసి దళము వుంచుము'' అన్నారు.

రుక్మిణి మరల ''ఫలమో, ఘవరసంబో''... అంటూ మరల దళం వుంచింది. కాని ఈసారి పద్యం పూర్తి కాక ముందే కృష్ణుడు పైకి లేచాడు. జనంలోంచి మళ్ళీ నవ్వులు! ''అక్కా! నీ భక్తి మధ్యలోనే పరాకాష్ఠ నందుకున్నది చూచితివా'' అని రెండవసారి స్థానం వారు సమర్థించి ప్రేక్షకుల నోటికి తాళం వేశారు.

కెందుకు నాన్నా నా మట్టుకు చదువుకొనేందుకు ప్రత్యేకంగా గది కావలెనాన్నా'' అన్నాడు మా అబ్బాయి.

''నీవు మట్టుకు ఇక్కడ ఉండవచ్చావా ఏమిటి పెద్దఅయిం తరవాత ఏ వూళ్ళో ఉద్యోగం అవుతుందో ఎక్కడ వుంటావో నీకు మట్టుకు గది ఎందుకురా'' అన్నది ఆడపిల్ల.

''నాకు కావాలె ... అదంతా నీకెందుకూ'' అని మొగపిల్లవాడు ఉరిమి చూశాడు.

''నీకు ... అనవసరం ... అంతవరకు నిజం, నాకంటే ... బట్టలూ, సొమ్ములూ ఉంటాయి కాబట్టి ప్రత్యేకం గది కావలె'' అన్నది. అది సహేతుకంగా మాట్లాడాలని ప్రయత్నిస్తున్నట్టు.

''నీకున్న- పెట్టెకూ, సొమ్ములకూనూ ఓ పెద్ద గది కూడానూ! వెధవది రెండు పెట్టెలున్నాయో లేవో!!'' అన్నాడు వీడు రొమ్ము విరుస్తూ.

''నీకు ఏడ్సినైలే...'' అన్నది.

''నీకు ఏడ్సినై మాటలు సరిగ్గా రానీ'' అన్నాడు- వీడు ముక్కుపుటాలు ఎగరేస్తూ.

''వెధవగది నీవే తీసుకో- నాకొద్దులే''- అని కళ్ళ నీళ్ళు గుక్కుకుంది ఆడపిల్ల.

''ఆ వెధవ గది అంటావా'' అని లేచాడు, కోపంతో, నాకు వళ్ళు మండిపోయింది, వీళ్ళ పోట్లాట చూస్తే.

''నోరు మూయండ్రా భడవల్లారా, ఆలూ లేదూ సూలూ లేదూ కొడుకు పేరు సోమలింగమన్నట్లుంది. ఇల్లు కట్టనూ లేదు, పెట్టనూ లేదూ, మీరు గదుల కోసం పోట్లాటా!!'' అని వాళ్ళ ఇద్దరినీ సర్ది పడుకోండి అని పంపించి ప్లానులు ముందేసుకొని, దక్షిణపు వేపు గోడకు రెండు కిటికీలు పెడితే బాగుంటుందా లేక దక్షిణాన ఒకటే పెడదామా అని ఆలోచిస్తూ కూర్చున్నాను. సింహద్వారం మట్టుకు తూర్పుకే పెట్టడానికి నిశ్చయించాను. అయితే దక్షిణవేపు గదే పడకగది కావాలె. ఆ గదిలో ఎనిమిది మంచాలూ పట్టాలె. ఎట్లాగా అని తీవ్రంగా ఆలోచిస్తున్నాను.

ఇంతలోకే తొమ్మిది గంటలూ, ఠాంగ్, ఠాంగ్న కొట్టడం ఏమిటి, మా ఆవిడ ఘల్లు ఘల్లున గుండు చెంబుతో మంచినీళ్ళు పట్టుకుని రావటం ఏమిటీ, రెండూ ఒకసారే.

చిరునవ్వుతో మా కాంతాన్ని ఆహ్వానించాను.

''ఏం మహా సరదాగా ఉన్నారు ఇవ్వాళ'' అన్నది కనుబొమ్మలెగరేస్తూ.

''రా.రా. ఇట్లా కూర్చో చెప్పాను గాదూ నీకు, ఇల్లు కట్టించాలని ప్రయత్నం చేస్తున్నానని. అదీ సంగతి. ప్లానులు అన్ని తయారు అయినై. దక్షిణపు వైపున మన పడకగదికి రెండు కిటికీలుంటాయి. కావలసినంత గాలి. చూడు. ఇక్కడా... ఇల్లు ఇలాగ తూర్పు ముఖంగా ఉంటుంది- పడకగదికి అవతల చిన్న తోట. అందులో గులాబి, చామంతి, మల్లె, జాజి, గన్నేరు, రేరాణి మొదలైన పూల మొక్కలుంటాయి. ఆ పూలపై నుంచి వచ్చే మంచి గాలి సరిగ్గా మన గదిలోకి వస్తుంది. రెండే గదులు అందులో ఇది నేను చదువుకొనే గది. నా కుర్చీలు, బల్లా, బీరువా ఇక్కడే పెట్టుకుంటాను. ఏం అట్లా చూస్తావేం. అర్థం అవుతున్నదా

''ఇట్లా కాగితం మీద చూస్తే నాకు అర్థం గాదు ఇంతకూ స్థలం ఎక్కడ కొన్నారూ''

''ఇంకా కొనలేదు. ఎంతలోకి కొనాలె!''

'పోనీ డబ్బు అయినా సిద్ధంగా ఉందా' అంది మూతి విరుస్తూ, ఒక కన్ను మూసి ఒక కన్ను తెరచి.

'ఈ వెధవ ప్రశ్నలు వేస్తావని నాకు తెలుసు. అందుకనే నీకు ఇన్నాళ్ళు బట్టీ చెప్పలేదు.'

''అయితే ఇది వెధవ ప్రశ్నా డబ్బు లేకుండా ఇల్లు ఎట్లాగ కడతారండీ'' అన్నది ఆ మాత్రం నాకు తెలియదన్నట్లు చూస్తూ.

''డబ్బు కావాలే అనుకో'' అన్నాను నేను దర్జాగా...

''అనుకోవటం ఏమిటి కావాలె- ఉందా'' అంది ఆవిడ వర్తకుడిలాగా కఠినంగా.

'ఉందా అంటే మరీ... రొక్కంగా లేదనుకో... కానీ కానీ...' అంటూ కళ్లు తేలేస్తూ అట్లాగే కుర్చీలో కూర్చున్నాను, కలంపుల్ల పళ్ళ సందున బిగించి కొరుకుతూ.

'రొక్కంగా గాక, నోట్ల రూపంగానా' అన్నది కాంతం వెటకారంగా నవ్వుతూ.

'అవునూ... నోట్లే... అంటే ప్రామీసరీ నోట్ల మూలకంగా' అన్నాను. హఠాత్తుగా ఏదో విధమైన సమాధానం చెప్పగలిగానన్న సంతోషంతో. నిజానికి మొదట నేను ఇటువంటి అసందర్భపు ప్రశ్నలు ఈవిడ వేస్తుందనుకోలేదు. ఏదో నాలాగే అందరి మోస్తరుగా సంతోషిస్తుంది అనుకున్నాను గాని.

ప్రామిసరీ నోటు అనే మాట వినేసరికి ముఖం ఇంత జేసుకొని... 'అప్పు

జేసి ఇల్లు కడతారూ' అన్నది. ఈ మాటలు ఎట్లాగా అన్నదో కాని నన్ను సాగదీసి లెంపకాయ కొట్టినా, అంత బాధ పెట్టేది కాదు. ఆ మాటలు అంతకంటే బాధ పెట్టినయి.

'అప్పంటే... అప్పు గాదు. నీకెందుకూ నీవూరుకో' అన్నాను విసుగ్గా ఏమీ తోచక.

'అప్పుగాకపోవటం ఏమిటి' అన్నది కనుబొమ్మలు ముడిచి.

'అప్పుకాక పోవటం ఏమిటంతే... బ్యాంకులో తెస్తాను' అన్నాను జయ సూచకంగా నవ్వుతూ...

బ్యాంకులో తెస్తే అప్పు కాదా అని అడుగుతుందని నాకు తెలుసూ. అడగనూ అడిగింది.

'అప్పేననుకో, అయితే మట్టుకు అది వేరు. ఆ కట్టిన ఇల్లు అద్దెకు ఇస్తే నాలుగేండ్లలో దాని అప్పు అదే తీర్చుకుంటుంది.' అన్నాను నేను. నిజానికి కూడా నా ఊహ అదే.

ఈ ఊహ ఆవిడకు నచ్చలేదు. మనం అద్దె కొంపలో నానా అవస్థ పడుతూ, కొత్తగా కట్టిన ఇల్లు అద్దె కివ్వటమా మహబాగుంది మీ ప్లాను' అని నీరసంగా మాట్లాడింది.

ఆడదానితో కాస్త రాజీకి వస్తే మంచిది. అందుకని 'పోనీ నీ మాట ఎందుకు కొట్టెయ్యాలె. మనమే ఆ ఇంట్లో ఉండి, అద్దె ఇస్తున్నట్లుగానే నెలకు పది రూపాయలు ఇస్తూ అప్పు తీరుద్దాం' అన్నాను. కొంచెం దారికి వస్తున్నదీ అన్న సంతోషం కూడా కలిగింది.

'అయ్యో!! అయ్యో!! మీరే అప్పు తీర్చేది! ఇల్లు మీరు కట్టనూ. నేను పురం ఉండనూనా!' అన్నది రాగాలు తీస్తూ.

'నేను కట్టలేనా' అన్నాను మూతి బిగించి.

'కట్టాలె!' అన్నది ఆవిడ చెయ్యి చాచి నేలవైపు పతాక హస్తాన్ని చూపుతూ.

'ఏం, అట్లా అంటావు! నేనేం కట్టలేననా' అని అన్నాను మీసం మెలేస్తూ.

ఇక అందుకుంది ఒక ఉపన్యాసానికి 'కట్టలేకేం! పెద్ద పిల్ల పెండ్లికి అయిన అప్పు.. ఇంతవరకూ.. దమ్మిడి తీరలేదూ.. ఏదో కరతారట.. కరటం' అంటూ మళ్ళీ అరిచేతులు అదోముఖంగా చూపటం విదిలించటం సాగించింది.

***

నాకు వళ్ళు మండింది.

'ఏం, అంత నిరసనగా మాట్లాడుతున్నావు నాకంటె ఎక్కువ సంపాదిస్తున్నారా మీ వాళ్ళు మీ నాన్న ఎక్కువ వాడా మీ తమ్ముడు నాకంటే పొడిచేవాడా అందరి ప్రయోజకత్వం తెలుసు!' అన్నాను నేను తల పంకిస్తూ చేతులు వూపుతూ.

'మా నాన్నకేం ఆయన రెండు ఇండ్లు కట్టించాడు. ఆయనను ఎక్కిరించ వచ్చారూ' అన్నది ఆవిడ. వాళ్ళ నాన్న గొప్ప గొప్ప సాహసకృత్యాలన్నీ చేసినట్లూ, అవి నేను కృతజ్ఞతతో జ్ఞాపకం ఉంచుకోక మహాపరాధం చేసినట్లూ. చూపులతో చెపుతూ,

'అవును, ఏం లాభం, ఆ రెండు ఇళ్ళూ అమ్మాడు మళ్ళీనీ.. వీలైతే పారుగిల్లు కూడా అమ్మేవాడు. చెప్పొచ్చావు ఆయన ప్రయోజకత్వం' అన్నాను నేను ముక్కుతూ.

'మీరు అమ్మరాదూ చల్లపల్లి వారి కెకినీ మహల్'

'ఇక చాలించు'

'మరి మా వాళ్ళ మాట ఎత్తకండి'

TARA ● 4546

కట్టమంచి చమత్కారాలు

కట్టమంచి రామలింగారెడ్డిగారు ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగా చాలా కాలం పనిచేశారు. ఆయన ఆజన్మ బ్రహ్మచారి. ఆంధ్ర విశ్వవిద్యాలయమే తమ ప్రేయసి అని చెప్పుకునేవారు. ఒక సభలో ఆయనను భీష్ముడు, హనుమంతుడు అంటూ కొందరు వక్తలు ప్రస్తుతించడం ప్రారంభించారు. తర్వాత రెడ్డిగారు అందుకుని ''లేనిపోని ఉపమానాలను, విశేషకాలను ఎందుకు దుర్వినియోగం చేస్తారు అవివాహితుడు అంటే సరిపోతుంది'' చమత్కరించారు.

చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి గారిని ఆస్థాన కవిగా నియమించిన సందర్భాన్ని పురస్కరించుకుని విజయవాడలో సభ జరిగింది. ఆనాటి సన్మాన సభకు రామలింగారెడ్డిగారు అధ్యక్షత వహిం చారు. రెడ్డిగారు అధ్యక్షోపన్యాసం చేస్తుంటే వెనుక నుంచి ఆపహాస్యంగా శాస్త్రిగారు ఏదో మాట్లాడడం ప్రారంభించారు. రెడ్డిగారికి చెళ్ళపెళ్ళవారంటే చెప్పలేనంత భక్తి గౌరవాలుండేవి. అయితే ఆయన అలా మాట్లాడడం అటు శ్రోతలకు, ఇటు రెడ్డిగారికి కూడా చాలా అసౌకర్యంగా వుంది. శాస్త్రిగారిని ఏమీ అనలేక సి.ఆర్.రెడ్డిగారు తన సహజ చమత్కార ధోరణితో- ''మా గురువు గారికి మొదటి నుంచి అంట కవిత్వం అలవాటు మరి. ప్రసంగాలలో కూడా అదే అలవాటు కొనసాగుతోంది.''

'మరి నేను ఇల్లు కట్టలేననబోకు'

'కట్టలేని స్థితిలో ఉన్నారు కాబట్టి కట్టలేరు అన్నాను తప్పా!'

'కట్టగలిగిన స్థితిలో మీ తమ్ముడు ఉన్నాడా'

'మళ్ళీ వాడి మాట ఎందుకూ'

'నా మాట ఎందుకూ'

'మా మాట నాకు కావాలె'

'వాడి మాట నాకు కావాలె'

'మొండి వాదన, తలాలేదు, తోకా లేదూ!'

'మొండి వాదన నాదా నీదా'

'మొండి వాదన కాక ఏమిటండీ ఇదీ చేతిలో దమ్మిడీ లేదాయె. ఊళ్ళో మూడు నాలుగు వందల అప్పులాయె. మరి మీ మాటలు చూస్తుంటే కోటలు దాటుతూ ఉండె! అదేమంటే... కోపాలు తాపాలూ! వెనకటికి ఒకడూ... ఎందుకు లెండి. మీకు సరసం తెలియదు. మాట్లాడితే మూతి విరుపులూ, ముక్కు విరుపులూనూ.'

'అదేమిటి అల్లా అయితే ఎందుకు మొదలు పెట్టావూ సరసమో విరసమో అనేసెయ్యి, అనదల్చుకున్నది.'

'కోపమేమో'

'చెప్పకపోతే మట్టుకు కోపం గాదా'

'మరేమి లేదు లెండి. వెనుకటికి మీ మోస్తరాయనే ఒకాయన... ...'

'ఆహా- ఏమిటా విరగబడి నవ్వటం... చెప్పి మరీ నవ్వు'

'ఒకాయన అన్నాట్టా... తమల పాకులూ ఇన్ని ఏ వెధవైనా ఇస్తే బాగుండూ వక్కలకు ఏం భాగ్యం ఎవర్ని అడిగినా, రెండు ఇస్తారు. సున్నం గోడకు గిల్లి రాచుకోవచ్చూ అనీ'

'అంటే నేనంత లేని స్థితిలో ఉన్నానా'

'మరి ఏముంది చెప్పండి ఇల్లు కట్టడానికి...'

'ఏమి లేని వాడకి అప్పు ఎల్లాగ పుడుతుందీ! పోనీ అప్పు పుట్టించే శక్తి అయినా ఉంది అంటావా!' అన్నాను నేను కనుబొమ్మలెగరేస్తూ.

'మన నిజస్థితి తెలిస్తే అది పుట్టదు' అన్నది ఆవిడ ఇక ఆ జవాబుకు తిరుగు లేనట్టు -

'మీ వాడికి ఇస్తున్నారు కాబోలు వేలకు వేలూ!!' అన్నాను.

'మా తమ్ముడికి ఒకరి దగ్గరకు వెళ్ళవలసిన అవసరం లేదు. వాడికేం కర్మం. మహారాజు బిడ్డ' అంది ఆవిడ గర్వంగా.

ఇట్లా మా ఆవిడ అసందర్భపు ప్రశ్నలన్నీ వేసినా ఆర్థిక పరిస్థితిని గూర్చి నిరసనగా మాట్లాడటం చూస్తే నాకు ఎట్లాగుందీ! నాద ప్రపంచంలో యమ ముఖోద్భవములైన రెండు వ్రుతులతో తుది శ్రుతి క్షోభిణి యందు విషాద స్వరముతో ఐక్యం పొందుతున్నట్లుంది. అంటే వళ్ళు మండిపోతున్నదన్నమాట. అందుకని చివరకు విసుగుతో 'అయితే నేనేనా దరిద్రుడ్ని, మీ తమ్ముడు మహారాజు బిడ్డ అయితే!' అని అన్నాను.

'నేను అన్నానా ఏమిటి అన్నీ మీరే అనుకొంటున్నారు' అన్నది ఆవిడ జవాబుగా.

'అనకపోతే మట్టుకూ, ఏమిటీ మాటలూ!! శుభమా అంటూ ఇల్లు కట్టుకొందామనుకొంటూ ఉంటే.' అన్నాను ముఖం చిట్లించి కోపంగా.

కోపం వచ్చిందని గ్రహించింది కాంతం... గ్రహించి... తగ్గింది. తగ్గి-

''కట్టండి మీకోదణ్ణం. సరేనా కట్టండి ఇల్లూ, అప్పుజేయండి!''

''అప్పుజేసే కడతానో, ఆదా చేసి కడతానో! అయినా మగవాళ్ళు ఏం చేస్తారో నీకెందుకూ! ప్రతిదీని నాకు కావాలని వస్తావూ. ఇక ఊరుకో'' అన్నాను కోపంగా.

''నేను ఏమన్నా అంటే ఒట్టు. రేపే కట్టండి.'' అన్నది రేపే అన్న మాట నొక్కి నొక్కి అంటూ.

''కడతాను చూస్తుండు. రేపే కడతానో లేకపోతే ఇంకా నాలుగేండ్లకే కడతానో తీరిగ్గా.'' అన్నాను నిర్లక్ష్యంగా నీ లెక్కేమిటి అన్నట్లు.

''మీ ఇష్టం అంటినిగా.. ఇక నన్ను వాగించకండి. పెద్ద పోట్లాట అవుతుంది. ఇంతటితో పోనీయండి రికామిగా'' అన్నది. మాటలో ప్రతి అక్షరాన్ని సాగదీస్తూ.

నేనూ ప్రతి అక్షరాన్ని సాగదీస్తూనే జవాబు చెప్పాను. ''సకామీగానే... కడతాను, నీ సలహా ఏమిటి... నాకు నీ మాటలు వింటూంటే మంటెత్తుతుంది. మనిషియందూ... ఒక్క పిసరు అన్నా... గౌరవం లేదాయె... యెంత చెప్పినా మనిషియందు నమ్మకం లేదాయె! ఇంతకూ నీకు స్వంత ఇల్లు ఉండే ప్రాప్తి ఉన్నట్లు లేదు. నేనేం చేసేది:- ఊహు- అటు తిరుగు.''